# పెద్దకథ:

# ధూమ వలయం

## పి. మాధవరావు

జెండా ఎగురుతోంది. రెపరెపా ఎగురుతోంది. గాలిలో కలసిపోవాలన్నంత పట్టుదలతో ఎగురుతోంది. పాట పాడుతున్నారు. జాతీయ గీతం.... జనగణ మన....అధినాయక.... అర్ధం కాని భాషలో పాడుతున్నారు. అంటే అక్కడ పాడే వారికి మాత్రమే అర్ధంకాని భాషలో పాడుతున్నారు బెంగాలీ భాషలో పాడుతున్నారు. ఏక కంఠంగా పాడుతున్నారు. పాడే వారెవరూ కదలడం లేదు. నడిచే వారంతా ఆగుతున్నారు. అందరిలా రిక్షాను దూరంగా ఆపి తాను కూడా ఆగాడు రాములు. రాము ఆగగానే పాట ఆగింది. పాడటం అయిపోయింది కనుక పాట ఆగింది. అందరిలో కదలిక....భక్తి.... గౌరవం—— కలిగాయి. అందరూ తెల్లబట్టలేసుకున్నారు తెల్లగా వుతికిన బట్టలేసుకున్నారు. ఆ క్షణానవారి మనసులు అంత తెల్లగా వున్నాయి వారి బట్టలు. రాములు గుంపులోకి వెళ్ళాడు. ఎవరూ ఏమీ అనలేదు. ఎవరూ ముట్టుకోవద్దన లేదు. అందరూ ఏదో తింటున్నారు. రాములుకూ పెట్టారు.రాములూ తిన్నాడు. తిని ఎందుకట్లా మూగినారని అడిగినాడు. నవ్వినాడు ఓ వృద్ధుడు చెప్పక. "ఇండిపెండెన్సు డే" అన్నాడో యువకుడు అతనికే అర్థం కాకుండా. అమాయకంగా చూశాడు రాములు. "స్వాతంత్ర్య దినోత్సవం" అన్నాడో అనామకుడు. కొంచెం అర్థమయ్యింది రాములుకు. పూర్తిగా అర్థమయ్యేలోపునే ఉపన్యాసం ప్రారంభమైంది. రాములు వింటున్నాడు. ఎక్కడా ఏ అలజడీలేదు. మంది ఎక్కుతున్నారు. అంటే సంఖ్య పెరుగుతోంది. ఉపన్యాసం మొదలైంది.

"మనకు స్వాతంత్ర్యం వచ్చింది. ఇరవై ఐదేళ్ళ పండుగ— రజతోత్సవం కూడా జరుపుకున్నాం. జరుపుకున్న తరవాత మనమేం సాధించాం—" "అవును ఏం సాధించాం" రాములుకే కలిగింది ఆ ఆలోచన. చెప్పేలోపున....మళ్ళీ అందుకున్నాడు ...."ఏవి సాధించామంటే....

(ఈ రచనకు ముగింపు లేదు. సంఘానికీ- దానితో ముడి పడ్డ జీవితాలకీ ఎప్పుడూ ముగింపుండదు. ఈ సాంఘిక వ్యవస్థ మారిన్నాడు, మార్చటానికి రాములు లాంటి జనులూ యువకులూ (విద్యావంతులైన) కలిసికట్టుగా పూనుకొన్న నాడే.... వాటి ఉదయమే— ఈ రచనకు సాయం సమయం మరో ఉదయం – రచయిత)

కులమత వర్గ భేదాలు పోవటాన్ని ఇంకా బలపర్చాం" రాములు దీక్షగా వింటున్నాడు.

"మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహా పురుషుల్ని ఈ శుభ సమయాన జ్ఞాపకం చేసుకోవాలి.

"ఎందుకూ" రాములుకు కల్గిన సందేహం.

"మహాత్మాగాంధీ, నెహ్రూ, పటేల్, తిలక్ వీరంతా పోట్లాడి స్వాతంత్ర్యాన్ని తెచ్చారు. ఆంగ్లేయులు మనపైన అరాచకత్వాన్ని సాగించే రోజుల్లో వారిని పారద్రోలి మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిన వారా మహాత్ములు ఆ ముష్కరుల పాలనలో........"

"రూపాయికి నాలుగు కోళ్ళు.... రూపాయికి పదిశేర్ల బియ్యం" అని చెపుతాడనుకున్నాడు రాములు.

"మనం ఎన్నో ఇక్కట్లకు గురియై, భూస్వాముల చేతి క్రింద జీతగాళ్ళుగా వుంటూ నానా హింసలూ అనుభవించాం. ఐతేనేం— ఇప్పుడవన్నీ పోయినాయి. ఇంకో ముఖ్య విషయం ఏమంటే ఆ కాలంలో అస్పృశ్యతకు ప్రాధాన్యతని ఇచ్చేవారు. అంటి అంటరాని తనానికి ప్రాధాన్యత ఇచ్చేవారు. కాని ఈనాడది పోయింది. మాదుగులందరూ ముట్టుకుంటున్నారు. వారికి ఈ సంఘంలో సమానాధికారాలు లభిస్తున్నాయి. వారికీ అందరితో సమానంగా ఉద్యోగాలిస్తున్నారు. కారణం.... గాంధీ మహాత్ముడు వార్నెదురించి మనకు స్వాతంత్ర్యం తెచ్చాడు మనం స్వతంత్రులుగా బతుకుతున్నాం — ఎప్పట్నించి ?.... ఇరవై ఏడేళ్ళ నించి...."

రాములుకు మళ్ళీ ఆలోచన. తాను పట్నం వచ్చేనాటికి స్వాతంత్రం వచ్చిందో.... అహఁ వచ్చింది ఎందుకంటే తనపదిహేనవఏట తానువచ్చాడు. పట్నం అంటే పదేళ్ళకు పైన అయింది అయితే స్వాతంత్రం ఉంటే తానెందుకు వచ్చేవాడు తన తల్లిని — ఆ కరణం చెరచినప్పుడు — అది విషం తాగి చచ్చినప్పుడు తనీ వూరికి వచ్చాడు — మరి అంతా అందర్ని ముట్టుకుంటున్నారన్నాడుగా.... అవును అవును నిజమేఁ ముట్టుకుంటారు.... అందుకే కరణం తన అమ్మను ముట్టుకున్నాడు అందరి ఎదురుగా!— కాదు— చాటున పొలంలో

రాత్రిపూట-మరి తనను ముట్టుకున్నాడా? లేదు— రాములు ఆలోచిస్తూండగానే వినపడసాగింది.

" — — ఇప్పుడు మన ఈ గుంపు లోనే మాలా మాదిగా— చాకలి— కమ్మరి కమ్మర బ్రాహ్మణ — మొదలైన నీచ వృచ్ఛకులాల వారందరూ ఉన్నారు. అయితే ఒకరొకరు ముట్టుకోవటం లేదా? ఎవరన్నా ఏమన్నా అంటున్నారా.... లేదు.... కారణం?.... మనమంతా ఏకైక భారతావని బంగారు బిడ్డలం...."

రాములుకు నిజమే ననిపించింది. తను మాదిగ అయినా రోజూ రిక్షాలో.... ముట్టుకుని....కాదు రిక్షా ముట్టుకుని ఎంత మందిని మోస్తున్నాడు...."

"పోతే మనపైన........" బుర్ర గోక్కున్నాడు నాయకుడు. "మనపైన రెండు మూడుసార్లు, విదేశీయులు దండయాత్ర చేశారు. కాని మనం.... జననీ జన్మభూమిశ్చ। స్వర్గాదపి గరీయసి.... అన్నట్లుగా అంటే, తల్లి, పుట్టిన భూమి స్వర్గం కన్నా ఎక్కువ అన్నట్లుగా విదేశీయులతో పోట్లాడి మన తల్లిని, మన దేశాన్ని రక్షించుకున్నాం...."

రాములుకు మళ్లీ ఆలోచన. 'తన తల్లిని ఎవరన్నా రక్షించారా.... ఎందుకు ఏమో.... అది తన కొక్కడికే తల్లి' సరిపెట్టుకున్నాడు రాములు. 'తాను పుట్టిన వూరు తనకు స్వర్గంకన్నా ఎక్కువ.... అందుకు... తానెన్నడూ ఆ వూరి కెళ్ళలేదు విడిచినప్పటినుంచీ.... అది తనకు పాపం.... రాములుకు బాధనిపించింది. ఇంకా ఉపన్యాసం వినబుద్ధి కాలేదు. అయినా అదై పోయింది.... నాయకుడు స్టేజి దిగాడు. కారు చెడిపోయిందట ఇంటికెళ్ళటానికి.... రాములు తన రిక్షా పైనే ఇంటిదగ్గర దించి వచ్చాడు ఫ్రీగా. తోవలో నాయకుణ్ణి కొన్ని ప్రశ్న లడిగాడు. అతడు ఎప్పుడు చెప్పే జవాబులు చెప్పాడు. ఆ తృప్తితోనే రాములు కిరాయడగలేదు, నాయకుడివ్వలేదు.

తాను కూడవేసిన డబ్బుల్తో ఓ తెల్లగా వుతికిన పాత పాంటూ, షర్టూ కొనుక్కున్నాడు. ఇంకా కొన్ని తినుబండారాలు కొన్నాడు రాములు. ఊరికి పయనమైనాడు ఆనందంగా, సంతోషంగా.... పదేళ్ళ తరవాత....

## 2

ఊరికి చేరేవరకూ రాత్రైంది. ఆ వూర్లో బస్సు దిగిం తర్వాత ఆరుమైళ్ళ దూరాన మరో వూరుంది అదే రాములు స్వంత వూరు. నడిచి పోదామనుకున్నాడు రాములు స్వంత వూరుకి. కాని దూరాన్నుంచి లైట్లు వేసుకుంటూ ఓ మోటారు వచ్చి ఆగింది, అది తన వూరికేనని తెల్సుకున్నాడు రాములు, సంబరపడ్డాడు. ఆనాడు తను ఈ వూరు విడే నాడు సర్వీసు లేకపోయేది. నడిచి వెళ్ళేవారు. దొరలకు అంటే కర్ణాలకు, కాపులకు, పటేండ్లకు మాత్రం బండ్లుండేవి. కచ్చడాలుండేవి. వాటిల్లో వెళ్ళేవారు. చాకలివాడు బండికొట్టేవాడు. మచ్చూకారువాడు బండి ముందర పరుగెత్తేవాడు. ఎన్నడూ మాదుగలు బండెక్కలేదు. ఈనాడు మోటారెక్కుతున్నారు. రాములుకు అధిక సంతోషమైంది. సర్వీసెక్కాడు. అంతా చూశాడు. అందరి

కన్నా తన బట్టలే తెల్లగున్నాయి. ఓ సీట్లో కూర్చున్నాడు. కూర్చున్న వాడల్లా మళ్ళీ లేచి నుంచున్నాడు - పక్కన రామయ్య పంతుల్ని చూసి.

"కూర్చో నాయనా మళ్ళెవరైనా కూర్చుంటారు అసలే అలగా జనం" అన్నాడు రామయ పంతులు. పక్కనే గొంగడి దులుపుతూ నించున్న మల్లిగాణ్ణి చూస్తూ, రాములుతో. రాములు సంబర పడ్డాడు. నిజంగా, గాంధీ మంచి పనే చేశాడనుకున్నాడు.... అనుకుని కూర్చున్నాడు.

"ఏ వూరు బాబూ మనది" పంతులడిగాడు. చెప్పాడు రాములు.

"ఎన్నడూ కనిపించలేదేం .. ??"

జవాబిచ్చాడు రాములు.

"ఓ....హో....హో హో ... మాద్గె సూరి అదే విషం తాగి చచ్చిందే.... ముండ....దాని కొడుకా-వా" పళ్ళన్నీ ఇకిలించాడు రామయ పంతులు. మూణ్ణాళ్ళ నించీ ముఖం కడుగని వాసన వచ్చింది. ఏం చెప్పకుండా ఊరుకున్నాడు. మళ్ళీ అడిగాడు రామయ పంతులు. రాములు మనస్సు కలుక్కుమంది, ఔనన్నాడు.

"కాలం మారిందయ్యా ఈ మధ్య కాకికీ కోకిలకీ భేదం తెలియడంలేదు. కోకిల కేమిటి హంసకూ, కాకికీ" నశ్యం పీల్చి డబ్బా మూత పెడుతూ నవ్వుతూ సర్వీసంతా తిరిగి చూసి (ఇంకెవరన్నా నవ్వుతున్నారా అని) నవ్వాడు రామయ పంతులు. ఎవరూ చప్పుడు చేయలేదు. రామయ పంతులు సవరించుకుని కూర్చున్నాడు. అయినా రాములుతో ముచ్చట పెడుతూనే ఉన్నాడు.

"రామిగా, రేపు జాతరని వచ్చావా" అన్నాడు.

'రామిగా' అన్న పదం రాముల్ని బాధించినా 'జాతర' అన్న పదం సంతోష పెట్టింది.

వివరాలడిగి తెలుసుకున్నాడు. జాతర మూలంగానే రేపు పనుంటుందని పొరుగూళ్ళో పని ముగించుకొని వస్తున్నానన్నాడు రామయ పంతులు.

వూరు వచ్చింది. సర్వీసాగింది. రాములు దిగాడు. రామయ పంతులూ దిగాడు దూరంగా నడవసాగాడు. రాములు కాశ్చర్యం వేసింది. మనస్సు కలుక్కుమంది. అందరూ రాముల్ని చూస్తున్నారు. రాములందర్నీ వింతగా చూస్తున్నాడు. అదేమనుషులు, అదేతీరు, అదే పోకడ కనిపించింది. రాములుకు తాను వెళ్ళేనాటికీ ఇప్పటికీ భేదంలేదు. వయస్సుల్లో తప్ప. పొద్దుటి వుపన్యాసం రేడియోల్లో వినవస్తుంది. వూరి పంచాయితీ పబిక్ రేడియోలో వినవస్తూంది. రాములు విన్నాడు. ఆ వూరికి.తన వూరికి రేడియో వచ్చినందుకు సంతసించాడు. తన పినతండ్రి చంద్రయ్య ఇంటికి వెళ్ళాడు. చంద్రయ్య గుర్తించలేదు చీకట్లో. ఆరాలన్నీచెప్పినాక కావలించుకోబోయినాడు. కాని....రాములు బట్టలు చంద్రయను దూరం జరిపాయి. చంద్రయ జరిగాడు రాములు ఆప్యాయంగా కావిలించుకున్నాడు.

గూడెమంతా, మాద్గులిండ్లన్నీ పాకిపోయింది. రాములు వచ్చాడన్న వార్త. అందరు మూగారు. కొందరాడ పిల్లలు రాముల్ని చూసి సిగ్గుపడ్డారు. కొందరు

పరాచికాలాడినారు. ఆ రాత్రి సుఖంగా–స్వాతంత్ర్య దినంనాడు స్వాతంత్ర్యంగా నిద్రించాడు రాములు చంద్రయ మంచం పైన.

## 3

రాములు ఉదయమే లేచాడు. గూడెమంతా లేచారు. ఉదయమంటే తెల్లవారు ఝామున నాలుగు గంటలకు రాములు యాప్పుల్ల తీసుకుని ముఖం కడుక్కున్నాడు. రాత్రి కట్టుకున్న లుంగీ విప్పేశాడు. వచ్చేటప్పుడు కట్టుకున్న పాంటూ షర్టూ వేసుకున్నాడు. తలదువ్వుకున్నాడు. ఇటూ అటూ తిరిగాడు. గూడెం వాళ్ళందరితో మాట్లాడాడు. రాత్రి తెచ్చుకున్నఅరటి పండ్లలో రెండు ఏళ్ళూ బ్రెడ్డులో నాల్గు స్లయిసులూ తిన్నాడు. చంద్రయ కూతుర్తో చాయ్ పెట్టమన్నాడు. కిసుక్కున నవ్వింది మల్లమ్మ.

"మనకు శాయెందుకన్నా" అన్నది.

"ఏంది....జెర దాగాలె తల్కాయె నొస్తది"

"ఏం నొచ్చినా మనకు శాపత్తా శెక్కరెక్కడ్డి"

"ఎందుకు"

"అవునన్నా"

"అదే?"

"నీక్దెల్వదు నువ్వొయినప్పటి సంగతె ఇప్పుడు గూడ"

"ఆయ్ కారటియ్యాలే శెక్కరకి"

"ఇచ్చిన్రుగనీ దొరగ్గావల్నని తీసుక్కున్నడు"

"మరెట్లిప్పుడు"

"ఊరెన్క వొడ్డిల్లకాడ ఓటులున్న స్యూడు"

ఆణ్ణన్న దాగి స్తావనిత్తారా"

"ఏవో, ఎవర్ గుడ్తువడ్తర్ గన్క.

"సరె పోయెస్త .... లచ్చిగాణ్ణి దోల్కపోత"

రాములు టీ తాగటానికి వెళ్ళాడు. ఊరంతా చూస్తూ వెళ్ళాడు.

ఎదురైన వారంతా రాముల్ని క్రింది నుంచి పైవరకూ చూసినారు. గుర్తించినవారు పలకరించారు. రాములు బట్టల్ని చూసి కొందరు ఎవరోఅనుకున్నారు.

వడ్లవాడ కట్టుకు కర్ణాల ఇళ్ళముందు నించే వెళ్ళాలి. రంగారావు యాప్పుల్ల నోట్లో వేసుకుని అరుగుపైన కూర్చున్నాడు. రాములు వెంటనడిచే లచ్చిగాడు రంగారావుకు దండం పెట్టినాడు.

రంగారావు కళ్ళ కడ్డంగా చేతులు పెట్టుకుని కళ్లు పులకరిస్తూ రాముల్ని చూశాడు 'ఎవడ్రా ఆయిన లచ్చిగా' అని కేకేశాడు.

"అయ్య....మా పెద్దయ్య కొడుకు రాములు"

"ఎవడు రావిఁగాడా....ఎన్నడొచ్చె. అరె రాములూ అంటవేంరా"

"బాఁచెన్ అదే అయ్యఆయ్న పేరు"


"ఏం పట్నంబాబు పెట్కున్నాడా"

"కాదయ్యా మొదటీ లె వుండె"

"నీ తల్లి నాకెరక్కలేందెక్కడ్దిరా ఆనాడు లేదు ఈనాడు లేదు.... నా అయ్య బిల్వలే నా తాత నిల్వలే నేనెట్ల నిలుస్తరా....రాములూ చీమలూ అంట."

"అవ్ నీ కాల్మొక్త"

రాములుకు వళ్ళు మండింది. రామిగా




అన్నందుకొ్కాదు. పదేళ్ళక్రితం తన తల్లి చావుకొ్కారణమైన రంగారావును ఎదురుగా చూసినందుకు

"ఏంర రామిగా బాగున్నవా"

మాట్లాడకూడదనుకున్నాడు రాములు.

"ఏంరో హైద్రాబాద్ గొట్టం నీళ్ళెక్కినయా"

మెల్ల మెల్లగా ఎక్కసాగాయి రాములుకు.

"ఇయ్యాళ్రేపటి పోరల్లా మేం ముసలోళ్ళం" మిమ్మల్జూస్క బతుకుతం...."

'ఏవయిందయా ఇప్పుడు"

"అయ్యా?"

"ఏంరో మళ్ళీ పట్నం గిట్టపో బుద్దయితున్నదా"

"అయ్య తవర్ని గుర్తైగ్గలే" లచ్చిగాడందుకున్నాడు.

"ఏంర?"

అవున్నట్లుగా తలూపాడు రాములు.

"ఏంర....అపట్నం లేం పనేత్తసవ్" పైంట్ గియెంట్ బోర్గ దొడ్గినవ్"

"రిక్ష దోత్త..మాకే వొత్తది గన్క. నిషూరంగా అందామనుకున్నాడు రాములు. అన్నాననుకున్నాడు.

'ఊర్జూ స్టైందుకు వోతున్నయ్య కాలొ్కకత్త' లచ్చిగాడన్నాడు.

"సరె పో బిడ్డ"

టీ కొట్టు చేరాడు రాములు. లచ్చిగాణ్ని లోనికి రమ్మన్నాడు. కాని వాడు తప్పించుకుని వెళ్ళిపోయినాడు. రాములు లోనికెళ్ళాడు. ఓ బెంచి మీద కూర్చున్నాడు అక్కడ వున్నవార తా 'ఎక్కువ కులం' అనుకునే వాళ్ళే. అందరు 'చా'లు తాగుతున్నారు. ఫలహారాలేవీ చెయ్యటం లేదు. అంటే అందులో ఏమీ లేవు. ఎన్నడో అద్దాల డబ్బాల్లో పోసిన సేగూ. కారపటుకులూ తప్ప.

"ఏంగావలెసార్" సర్వరూ, అయిన యజమాని అడిగాడు రాములును.

"ఓ చా " తెప్పించుకున్నాడు. తాగాడు. లేచి డబ్బిచ్చొచ్చి మళ్ళీ కొంతసేపు కూర్చున్నాడు. ఇంతలో రామయ పంతులులోనికొచ్చాడు.

'రాండి పంతులూ కూకోండి' అన్నా బ్రహ్మయ.

కూర్చోబోతూ రాములును చూసి చివాల్నలేచాడు రామయ పంతులు.

"ఏం బ్రహ్మయ్యా"

"అయ్యా"

"ఏం.... మీరు మమ్మల్ని బ్రతక నిస్తారా"

"అదె అయ్య కాలొ్మక్తం...."

"ఏదో కలికాలం చెడినామగదాని మీతో తాగుతున్నాము. పాలు కలిశాయి గదా చాలో తప్పేముందని...."

"ఇప్పుడేవాయె పంతులూ"

"ఏం కావాలి.... నీ గిరాకీ కొరకు మాల మాద్గుల్నికూడా రప్పిస్తున్నావు హోటల్లోకి.... ఇక మా కులం...."

"శ....శ ఎంతటి మాటంటిరి.... కాలొ్మక్త...."

"నా కళ్ళెదుటే రామిగాడు తాగితే"

"ఎవరయ్యా ? "

"అదిగో"

ఆశ్చర్యపోయాడు బ్రహ్మయ. తెరుకోకముందే

"చూశావా" అన్నాడు

"ఎవరు పంతులు ?"

"అదే మచూరు సుబ్బాని కొడుకు- పారిపోలే రామిగాడు"

"ఏడవ్వ .... గుర్తు పట్టలేదయ్యా-" రాములు అప్పటికే గుడ్లప్పగించి చూస్తూ నిల్చున్నాడు. నిల్చొని వెళ్ళ రాసాగాడు.

"అరె పోతావేంరా.... గిలాస్ కడ్గు నీయమ్మ" బ్రహ్మయ.

"అది కడిగితేం లాభం బ్రహ్మయా పారెయ్యిలేదా ఆర్నెల్లు పాతిపెట్టు...." రామయ పంతులన్నాడు.

"అంతెనా.... అయితె.... ఎంగిల్లెల్ల ముట్కొవాలె అందుగడ్క వంటున్న"- అరె పోతావేంరా.... కడుగ్గిలాస.... కడ్గిన వన్కరాదు.... తేగిలాసు పైకం- రూపాయి"

"రూపాయి ఎందుక" రాములుకు చాలా బాధగావుంది

"గిలాసు వన్కరాదు తొందర్గదియి"

"పైసలు వనొక్కస్తాయి"

"అరె పట్నం మాటలు పట్నంలో మాట్లాడుతే పైసల్దే" ఇంకా ఎక్కువ మాట్లాడి లాభంలేదని డబ్బులిచ్చి వొచ్చే శాడు రాములు. 'రామయ పంతులు రాత్రి తన పక్కన కూర్చున్న రామయ పంతు లేనా ? ఎందుకింత పొగరు' రాములు ఆలోచిస్తూనే వెళ్తున్నాడు. గుడి వరకూ వచ్చాడు. అంతా తెల్సిపోయిందిరాములు వచ్చాడని. అందరూ గుర్తించారు. ఏక గ్రీవంగా రాముల్నా రామిగానిగా.

గుడి దగ్గర పందిర్లు కడుతున్నారు. దళ్ళు కడుతున్నారు. వంటలకు సిద్ధం చేస్తున్నారు జుట్లూ, నామాలూ, తమల పాకులు నములుతా మురికి తుండు గుడ్డ చాతీ వరకు చుట్టుకుని అయ్యవార్లు వస్తు న్నారు. దుకాణాలుదిగుతున్నాయి-దాదాపు రాములు వచ్చినప్పటికి నాలుగ్గంటలు గడిచిపోయినాయి.

· పళ్ళదుకాణాలూ, సిగిరెట్లూ ఆకులూ, ఫలహారాలూ మిఠాయిలూ, సేగూపప్పు, జంతికలూ, మరమరాలూ, అంతా చిన్న చిన్న గుడిశెలు వెదురుబొంగుల్తో అందంగా కట్టినారు.

పదకొండు గంటల వరకూ అంతా పట్టణంలా తయారైంది అందంగా తయారైంది. ఎగ్జిబిషన్‌లా తయారైంది. బొమ్మల వాళ్ళు బొమ్మలమ్ముతున్నారు పిల్లలు తటీలూ పేకాటా కొనుక్కుంటున్నారు ఓ పిల్లవాడు పిల్లనగొయ్యి (పిల్లనగ్రోవి, Flute) కొనుక్కున్నారు. రాముడుకది పాడలంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు కొనుక్కోవాలంటే డబ్బుండేది కాదు. కొన్నా పాటరాక పోయేది, పాముల వాళ్ళు పాడుతే వినే వాడు ఇప్పుడు కొనుక్కుంటే,అందరూ వెక్కిరిస్తారు. ఆ పిల్లవాణ్ణి దగ్గరికి పిల్చాడు రాములు.

"ఏది పాడురా ..." అన్నాడు వాడు సిగ్గుపడుతూ వూదాడు అది ఏదోవిధంగా కీచుమన్నది. రాములుకు పాడాలని కుతిగా వుంది. ఎవరూ చూస్తూలేరని గమనించి.

"అట్ల గాదుతే...." అని తీసుకొని నోట్లో పెట్టుకుని వూదాడు. ... మొదలా పిల్లవాడు పాడినట్లే అంది.

"నేను చిన్నప్పుడు వాడింది .... నాకేవొస్తది." అని మళ్ళీ నోట్లోపెట్టుకుని వూది వేళ్ళను కొంచం ఆడించాడు. కొన్ని రాగాలు పలికింది.

"ఇది పావులది. ఇదేం బాద్తది..... పట్నంలో దొర్కుతయి మంచివి —" అన్నాడు తిరిగి ఇచ్చేస్తూ రాములు.

గుడిలో అర్చన ప్రారంభమైంది. అంతా వచ్చారు ఆడా మగా, గుడి అరుగులపైన తాటాకు కప్పులు వేశారు. క్రింద చాపలు పరిచారు. వాటిపైన బ్రాహ్మణ స్త్రీలు ఓ వరసా పురుషులో వసా కూర్చున్నారు. ముందర తరువాత, ఒక్కోచాప, స్థలం వదిలి తరువాత కులాల వారు కూర్చున్నారు. అంటే కాపు, వడ్ల, కోమటి, సాల, అవుసల, కమ్మరి వారు, అరుగు క్రింద చాకలి, కుమ్మరివార్లుకూచున్నారు దూరానదప్పులు పట్టుకొని కొందరు ఉత్తగాకొందరుమాదిగ వారు "నిల్చున్నారు" ఆ పక్కన మాల వారు నిల్చున్నారు. రాములూ ఓ కొనాకు నిల్చున్నాడు.అందరూ జాతర మూలంగా కొత్త బట్ట లేసుకున్నారు. రాములు వాళ్ళలో ఆడవారు ముతక ఎర్ర కోకలూ, మొగవారు సైనుబట్ట అంగీలూ కుట్టించుకున్నారు. రాములందర్నీ పరికిస్తున్నాడు పలికించటంలేదు. కొబ్బరికాయలు పగిలాయి. తీర్థానికి రమ్మన్నారు. రాములు పోబొయ్యాడు. కాని అందరూ కలిసి ఆపారు.

రామయ్య పంతులు నామాలు పెట్టుకుని, పట్టు శాలువా కట్టుకుని, ఎర్రగా తయారై బడబడా ఏదో చదువుతూ అందరికీ తీర్థాన్ని పోస్తున్నాడు రాములు చూస్తూనే ఉన్నాడు.

రాములుకు నిన్నటి ఉపన్యాసం గుర్తుకు వచ్చింది. "........ఇక్కడంతా ఎన్నో కులాల వాళ్ళమున్నాం. మనం ముట్టుకోవటంలేదా అస్పృశ్యతా నివారణ జరిగింది...." ఎక్కడ జరిగింది ఎప్పుడు జరిగింది. ధనం గల పెద్దోళ్ళు సంఘాన్ని వారి కనుగుణంగా మార్చు

కుంటున్నారు. వారివే నినాదాలు. వారివే ఆచారాలు. వారివే రాజ్యాంగాలు. వారికి తోచినట్లుగా ఆచారాలను మార్చుకుంటున్నారు, వారికి నచ్చినప్పుడూ. పని తీరా అంటరాని వాళ్ళ నంటుతున్నారు."

రాములుకు బుర్ర వేడెక్కింది. అటు తిరిగాడు. అందరూ లేస్తున్నారు. పూజై పోయింది.

నాలుగు దళ్ళలో సంతర్పణ జరుగుతోంది. మాద్గెమాల వాళ్ళను గుడి ముందర లైన్లు కట్టించి విస్తళ్ళలో అన్నం పడేసి ఆకు మడచి వారి కేస్తున్నారు. వారు రుమాలో కొంగో పట్టి తీసుకెళ్తున్నారు. రాములు తీసుకోలేదు.

"కండ కావరం ఇవాళ్ళేపు ఎవణ్కి తక్వ"

"ఆఁ ...పెట్టకు....ప్రతోడూ మనకు పెత్తేలాగున్నాడు"

సంతర్పణతోపాటు తిట్లూ సాగుతున్నాయి.

రెండు గంటల్లు కావచ్చింది. సంతర్పణా సాపాట్లూ అందరివీ అయిపోయినాయి. "మైసమ్మ" దేవత పేరుమీదుగా బలి గంప తీసుకొస్తున్నారు. పెద్ద దున్నపోతును తెచ్చారు. బాగా అలంకరించారు. రాములు చూస్తూనే ఉన్నాడు. కాడిపైన దున్నపోతు తలను బలంగా అదిమి పట్టుకున్నారు. అది బాధగా అరుస్తోంది. అమాయకంగా చూస్తోంది. బండ మెసదు గొడలి పైకెత్తాడు. దున్నపోతు కళ్ళనీళ్ళు కారుతున్నాయి. రాములు జీవితంలో మొదటిసారిగా జంతువుల కళ్ళలో నీళ్ళు చూడటం. దున్నపోతు కళ్ళు అసహనంగా సహాయాన్ని కోరుతు-నట్టున్నాయి. కాని సహాయం చేసేవారెవరూ లేరు. అంతా మనుషులే. జంతువుల్ని మించిన మనుషులు నోరు లేని దానికి కూడా ప్రాణ భీతి.... బ్రతుకు తీపీ ఉంటాయనుకోలేదు రాములు. గొడ్డలి పైకెత్తగానే....మళ్లీ అరచింది. రాములు ముందాలోచించకుండా ఒక్క ఉదుటున గొడ్డలి పట్టుకున్నాడు. కొట్లాటైంది బాగా.

"ఇయ్యాళ్లిది జర్గొద్దు"

"ఏం....ఎందుకు"

"గాంధీ ఏం జెప్పిండు"

"నీ యమ్మ ముండ జెప్పిండు ఇడుప్ బే"

"ఇడుస్తేం జేస్తవ్.... దాన్ని సంపుతవ్ గద...."

"ఓర్నీ దంపు తేందిరా............ బలిరా....బలి. మైసమ్మకు దున్నపోతును అది దాన్ని అంటావ్........నువ్ గూడ ఛస్తవ్".

మైసమ్మకన్నా రాములుకూ తగ్గేదా. రాములుకు పోలీస్ పటేల్ వద్దకు పట్టుకొచ్చారు.

"ఏంరా లొల్లి.. బాగ జేస్తున్నవంట" పటేల్లు చుట్ట పొగ్గ వదుల్తూ.

"ఏం బే! పొద్దున్నుంచి తెగ నొర్గుతున్నవంట. పెద్ద యోగ్" రాములుకు కోపం రాసాగింది.

"సూస్త మేంర కావలోడా" ప్రజలు ఏం జాతి చేశాడు? కావల్లి మల్లయ్య పటేల్లు దీక్షగా కాన్పబల్లు గిరగీసి చూస్తూ ఊరుకున్నాడు.

అనామిక

"ఏంర బలి జర్గనీయ లేదంట"
పటేల్ కొంచెం నెమ్మదిగా అడిగాడు.

"అవ్"

"ఏం ఎందుకని..."

"ఎందుకు జంపాలె దాన్ని"

"బలిబే.... మైసమ్మకు"

"బలేం బలి. మైసమ్మే వన్న దున్నపోతును తింటదా"

"ఏంర ఎదురు మాట్లాడ్తవ్"

"ఎదురేంది"

"సూద్రో ఈడెట్లో వొంకర మాట్లేడ్తడు."

"వొంకరేంది. దున్నపోతును జంపొద్దంటున్న"

"లేకపోతే నిన్ను జంపాల్నా"

"మనల గోస్తె నొప్పి గాదా"

"ఏంద్రో?"

మనది పాణవే దాంది పాణవే"

"కాని మైసమ్మకు బలియ్యక పోతె ఎత్తది....గత్తరొచ్చి సస్తుంటె నువ్ సుదురాయిస్తావ్ బే"

[illegible] మైతె చస్తుమి [illegible] టీ తాటి నన్ను జాకెమ్మంటివా [illegible] మెన్నె పోతు గట్టి [illegible] ఎట్లైనా [illegible] ఊకేర్తే [illegible]

"అవును [illegible] దాసొరుస్తే [illegible] "గడీలో రండిరా"

"ఇంకెక్వ బత్కదా." [illegible]

"అట్లెట్ల బత్కది .... మైసమ్మకి దున్నపోతు దానాయిస్నంతే."

"అరె మైసమ్మ దెట్లయితది .... ఇగ పేరు వెట్టంగనె మైసమ్మ దైతదా?"

"అరె మైసమ్మ కిద్చింరు బే .... మొదాట్నించి మైసమ్మ పేరుపెట్టింరు.... పనేక పోరగాణి మాట లెందుకు మాట్లాడ్తవ్."

"పేరు వెట్టంగనె మైసమ్మ వెల్లయితది .... నే నంట మైసమ్మ పటేలని.... నువ్వూర్కుంటావ్ .... ఇప్పట్నుంచి నిన్ను దుస్తున్న .... మైసమ్మకని మళ్ళ పండుగకు నిన్ను బలిస్తవంటె .... ఊర్కుంటావ్....ఓ రాత్రిర్లేచి ఊరిడ్చి పెట్టవ్ .... ఊరంతా ఒక్కటైతె .... దానికి నోర్లేదు ...దానికి దెల్వదు గన్క ఊర్కున్నది .... గదొక్కసారి మైసమ్మ మారమ్మదంటె....అదేవన్న మైసమ్మకు పుట్టిందా?"

"గుంజగ్గట్టేశి తంతరో ... జాతర్నాడెందుకతన్నుల్దింటవ్ ఒక్క [illegible] ట్లాదకు...." [illegible]

"తన్ని [illegible] దున్నపోతు [illegible] రాయుడు తన వాళ్ళందరికీ చెప్పి వొప్పించాడు [illegible]

## 4

....ఎర్రటి మంది బలినిషేధాన్ని అంగీకరించిన జిహ్వా చాపల్యం వ్యర్థలకు తోచిన విధంగా కోడి, గొర్రె మాంసు కొన్నారు. అంతా కొంత మాంసాన్ని మోటకట్టుకుని కల్లు దుకాణానికి చేరారు. తాజా కల్లు, చెట్లపైనుంచి దింపుకొచ్చిన

కల్లు, దిగిన తరువాత నీరేమీ కలవని కల్లు. [చెట్లపై నే కలిసిన కల్లు] కుండల నిండా పొంగుతూంది. అంతా చేరారు. రాములు్ను బలవంతంగా అటు తీసుకెళ్ళారు.

రాములు ఆలోచిస్తూనిల్చున్నా గౌండ్ల సుబ్బన్న చేశేపని చూస్తూనే వున్నాడు. సుబ్బన్న సాకరీన్ మెల్లగా కుండల్లో కలుపుతున్నాడు ఈ జనమంతా ఎవర్కి వాళ్ళు మాటల్లో పడివున్నారు. ఇదేదీ గమనించటం లేదు. రాములుకు చెప్పాలని వుంది. కాని చెప్పలేదు. చెప్పితే ఈ సారె చెవ్వు దెబ్బలే.

"కల్లు బాగ పొంగుతదేం సుబ్బన్నా" పెద్దకాపడిగాడు.

"మరేవన్కున్ను జాతరగదాని ఊరూ రెళ్ళి తాళ్ళు ఈదులు గీసిచ్చి తెప్పిచిన" ఓ దిక్కు సాకరీన్ కలుపుతూనే అంటున్నాడు.

"అద్గదీ అట్ల జెప్పుమళ్ళ అగ్గినంత వొయ్యాలె."

"తాగు తాగు ఆ యింత దాగు నాదేం బాయె పైన నీది...."

"అయ్య గోలీ గొట్టినాప్"

"మరే వన్కున్నవే మన సుబ్బన్నంటే."

అప్పుడే వచ్చి కూర్చున్న రాజిరెడ్డి అన్నాడు.

"అరె రాజిరెడ్డి గూడొచ్చిండా .... ఐ తియ్యాల నాదుక్నంల ఎవరేకం మిగ్లదు."

"అఁయ్ .... నేనేవన్న రావణాసురుణ్ణా" నవ్వాడు రాజిరెడ్డి. అందరూ కూర్చున్నారు.

కల్లు పొంగుతోంది. నోర్లూరుతున్నాయి.


"ఎందాన్క జేస్తవియా" పోగాలిడు పట్టలేక అన్నాడు.

"ఎహె జెర్రసేపే...." సుబ్బన్న ఇంకా కలుపుతూనే ఉన్నాడు. జనాన్ని చూపి, చెటపై కలిసినా తిరిగి నీళ్ళు కలుపుతున్నాడు. లెక్కలేనంతగా జనం రాసాగారు. కుండలు నూరుదాకా ఉన్నాయి. అవి సరిపోయేట్టు లేవు. నూరు కుండలను రెండొందలు చేసే యత్నంలో ఉన్నాడు సుబ్బన్న.

జనమట్లా వున్నారు, డబ్బట్లా వుంది. తాగేవారట్లా ఉన్నారు. పోసేవాడట్లా ఉన్నాడు. వాళ్ళలో వాళ్ళు చెణుకులు ఉవాచలూ.

రాములుకు తల తిరగ సాగింది. పట్నంలో కల్తీనూనె, కల్తీపాలు, కల్తీ పెరుగు, కల్తీ బియ్యం - అన్నీ కల్తీవే దొరుకుతాయి. సారుకల్తీ,మందులుకల్తీ, చివరకు విషంకూడా కల్తీయే. ఊరికెళ్తే ఏకల్తీలేని దంపుడుబియ్యం, చిక్కపాలూ ఏవైనా కల్తీ లేకుండా దొరుకుతాయను కున్నాడు. కాని ఇలా అవుతుందనుకో లేదు. స్వాతంత్ర్యం వొచ్చింది. అవును నిజంగానే వచ్చింది. కల్లులో నీళ్ళు కలపడంసుబ్బన్నస్వతంత్రం. కొనుక్కు తాగడం వీళ్ళ స్వతంత్రం. తరువాత తన్నులాడడం కూడా వీళ్ళ స్వతంత్రం. పోలీస్ పటేలకు తీర్పుల స్వతంత్రం. కర్ణానికి .... మున్సబుకూ .... అందరికీ ఏదో ఒకరకమైన స్వతంత్రం.

"రావేంర రామిగా" చేదుగా పిలచాడు సత్తిగాడు.




"అదేం దాగుతద్రా. ఆడు పెద్దది తాగుతడ్" తన తెలివికి తానే మెచ్చుకున్నాడు రంగడు.

"పెద్ద ద్యాడికెల్లి వొస్తది బే వాణికి" వెకిలిగా నవ్వాడు. వీరిగాడు

రాములుకు చికాకు వేసింది "ఏమిటి వీళ్ళ సంసారాలు" అర్థంకాలేదు రాములుకు.

"ఎందుకు రాదురా ఆడు మా రాజుగ రెచ్చగొట్టడు మా రాజుగ చాతనైనంత దాగుతడు" రంగడు మళ్ళీ అన్నాడు.

"రచ్చకొస్తే వొస్తది బే—పూటకు సంపోదు. మా కాక కొడుక్కు వోయిరాలే తల్లి నాల్గుదినాలుండి నస్తి నీ కాల్మొక్త అని ఉరొక్కచ్చిందు"

"ఆదేడ సంపాయిస్తడ్రా పోవంరి పోతు గడ్డికొడుక్కు. మా రావిగాణ్ణిజూడు దారోలె రచ్చగొట్టడు....వుఫ్న రచ్చ గుంజితె ఊరెల్లి వుర్కలె"

"ఇంత కేవంటవ్ రావిగాడు తాగుతడండవా?"

"అవ్"

"సద్దాగడు"

"కావురం బలిస్తె తాగడు."

"అ దింటె సణుగిరుగదంతడు."

"పో బే ఆణంతోళ్ళను లచ్చమంది న్యూశిన."

రాములు వింటూనే వున్నాడు. విన్నా ఏం చేయలేదు.

మళ్ళీ ప్రారంభమైంది కల్లుగోల.

"ఏం సుబ్బన్నో ఇంతాలిశంజేస్తివి"

"అరె మన సుబ్బన్న దాన్ని సార జేస్తున్నదేమొ నిల్వడు."

"నీ తల్లి పుల్లగ జేశి మన మొకాన గొట్టదా ఏంది"

"అ....అస్లెందుక్క జేస జెరసేపైతె బసాయె"

"కాని అసల్దొచ్చిందా...."

అర్థం కానట్లు చూశాడు సుబ్బన్న.

"ఏంద్రో మాద్గెముందా కొడుక్కులకు కూడా అది గావాలె" అన్నాడు పెద్దకాపు.

"మేం మన్సులం గామా" నర్సిగాడి ధైర్యం.

"మీరు పెద్ద గొడ్డుందింటోళ్లాయె"

"ఐతె....చిన్నది వట్టదా"

"మీర్దెచ్చుకున్న మూటల్దేందిరా"

"అందర్ దెచ్చుకున్నరా అట్లయితె మీరుకూడ దెచ్చుకున్నర్ గద...."

"నీ యమ్మ అందర్ దిందురుగాని ఊర్కోండిరా" సుబ్బన్న అరిచాడు.

## 5

రాములు కల్లు దుకాణంలోకి చూశాడు. అందరూ బాగా తాగుతున్నారు. అన్ని కులాలవారూ ఉన్నారు. కర్ణమూ. బాపనా తప్ప. పోలీసు పటేలు తప్ప. ఇంతలో ఓ చాకలి రంగక్క వచ్చింది.

"సుబ్బయ్యన్నా" అన్నది.

"అరె నీ కోసవే సూస్తున్న వొచ్చినావ్...." అన్నాడు సుబ్బన్న.

"నీళ్ళు కల్వంది శిక్కడ్డి కావాల్నట."

"....ఊ.... యాడికెల్లొస్తదట.... పేరుకు పెద్దలేకాని .... తాగం తాగం అంటర్."

"ఉశ్.... మెల్లె గను...."

"ఇగ మెల్లెగేంది" గునుగుతూ మూడులొట్లు తీసిచ్చాడు సుబ్బన్న. రంగక్క కొంగు చాటుకు పెట్టుకుని భద్రంగా తీసుకెళ్ళింది. అవి ఎక్కడికి పోతాయో రాములుకు ఆలోచించటానికేమీ సైము పట్టలేదు. రామయ పంతులూ. కర్ణం రంగారావూ. పోలీసు పటేలూ....వీళ్ళకా వెళ్ళిన కల్లు.... సుబ్బన్న. భయానికి పోలీసుపటేలుకూ. కర్ణానికీ ఇస్తాడు....ఫ్వరిన్ని చూచి రామయ పంతులూ పైస లివ్వడు.

గుడిశలో అందరూ తాగుతున్నారు. ఎక్కువవారు మాత్రం తలా ఓ గ్లాసూ లొట్టి తీసుకున్నారు. ఇక మాల మాదుగులకు ఓ మర్రాకు చుట్ల గరాటులా చుట్టి. అందరికీ ఇచ్చి ఓ పగిలిపోయిన గాజు గ్లాసుతో పోస్తున్నాడు సుబ్బన్న.

"ఏందయో తొందర్గ వొయ్" నాలుక తొందర పెడుతుండగా అన్నాడు మాల నర్శిహ్వం.

"నిల్వడు బే ఈడ్డి గనీ" రంగనికి పోస్తూ అన్నాడు.

"తలో గిలాసియ రాదు "

"యాడి కెల్లియాలె."

"పైక విఁ స్తలేం"

"నీ యమ్మ ఇయ్యకు బే.... ఇయ్యకు తాగకు."

"ఆళ్ళ కిచ్చినవ్‌గా మా కెందు కియ్యవ్"

"ఆళ్లు పెద్దోళ్ళు"

"అదంత నా కెర్కలే"

"ఎర్కలేకుంటె తాగకు బే"

"ఎందుగు దాగ?"

"అయితె సప్పుడు జెయక తాగు"

"తలో గిలాసియ్యవంటున్న"

"మళ్ళెన్న అంటవ్...."

"ఇయ్యవా?"

"అవ్ ఇయ్య"

"ఎందు కియ్యవ్?"

"ఎందుకియ్యాలె బే...."

"మంచిగ మాట్లాడ్రా సుబ్బా"

"బంచోత్ సుబ్బా ఏంద్రా నా బొడ్డు గోసి పేరు పెట్టినావ్"

"వాళ్ళందర్కి మంచి గిలాసు తలో టిచ్చి మాకేవాఁ పల్గిపోయిందాన్లోటి పోస్తవా" నర్శిహ్మ వూగిపోతున్నాడు.

ఒక్కసారిగా గ్లాసును నేలపైకి విసిరికొట్టాడు.

అది కాస్తా పగిలింది. చిత్తు చిత్తుగా చెక్కలు ముక్కలుగా పగిలింది పాపం పగిలిపోయేటుగా పగిలింది. దాంతో సుబ్బన్న తోక త్రొక్కిన త్రాచులా లేచాడు. నర్సిమ్మ జుట్టందుకున్నాడు.

ఇద్దరిలో కోపం రెచ్చింది. తన్ను కునారు గ్రుద్దుకున్నారు. తక్కువ వాళ్ళంతా ఒకటి కాగా, ఎక్కువవారు, వాళ్ళని రెచ్చగొట్టసాగారు.

"గిలాసిస్తావా ఇయ్యవా"

"ఇయ్య"

మళ్ళ గొడవ మొదలయింది.

"వాళ్ళు ఎక్వోళ్ళయితె ఏవన్న ఎక్కువుంటరా"

"అదే అనకు"

"బరాబర్ అంటం"

"అంటె దంతం"

"తిన్నినాగని అంటం వాళ్ళు పైన లిస్తరు మేం పెంకాసులిస్తరా? అందరం పైసలిస్తున్నం అందరం కల్లే తాగుతున్నం.... అందరికి ఒక్క గిలాసు తోటి పొయ్యి లేకపోతె తలో గిలా సియ్యి"

"అరె మళ్ళట్లనె కూస్తవేందిర. తన్నులు గావాల్నా"

"ఎవరికి నీకా"

"అబ్బేయ్"

"వాళ్ళన్ గోస్తె పాలెత్తయ్ మమ్మల్ని గోస్తె నెత్తురెత్తదా ఎవళ్ళు గోసిన గంతె"

నర్సిమ్మకు అందరూ సపోర్టుగా నిలుచున్నారు.

"ఎక్వోళ్లు తక్వోళ్లు ఏం లేదు. నా తిరి రేడియలేం జెప్పింది ను ఇన్నవ్ అంతపోయింది. నీ తాతతోనె ఇప్పుడంత ఒక్కటే ...సవానం అందర్నం దరు ముల్లోకవాలె. సొసంత్ర మొచ్చింది ఎరెక్కినా.... ఇగిట్ల మాట్లాడొద్దు."

పెద్దారెడ్డిసుబ్బన్నకుండవద్దికి చాటుగా వెళ్ళి లోటాడు కల్లు ముంచుకుతాగాడు. నర్సిమ్మ మూటవిప్పి మాంసం నోట్లో వేసుకుని, ఇంత చేతులో తీసుకుని, మరో లోటాడు కల్లు ముంచుకుని పరదా తొలగించుకుని గుడిశలోనికి జారుకున్నాడు.

రాజిరెడ్డి కోపంగాలేచివచ్చి నర్సిమ్మ గల్లా పట్టుకున్నాడు.

"ఏంద్రో ఏం కూశినవ్ మళ్ళకుయ్ నీయమ్మ ... నీ యక్క ...."

నర్సిమ్మ వణకసాగాడు, రాజిరెడ్డి శరీరం చూసి, కళ్ళను చూసి కళ్ళలోని ఎర్ర జీరను చూసి, చూస్తూనే వుండగా గూబగుయ్ మంది. ఆవేశం హెచ్చింది.

మాటకు మాట. దెబ్బకు దెబ్బ. తన్నుకు తన్ను ఎక్వయినాయి.

"మాదర్ చత్ ఎక్వోళ్ళ తోటిసాటి వెట్కుంటార్రా."

"మేం లేంది మీ రెట్లు బత్కుతర్ర"

"ఎందుకు బత్కం.... మీ బువ్వ దింటున్నమా? మీ నీళ్ళు దాగుతున్నవా? మా కష్టం జేస్కుంటున్నం బత్కుతున్నం"

"ఇంతకేవంటర్బే .... ఎక్వోల్ తక్వోలెవర్ లేరు"

"ఆఁ, ఆఁ?"

"పటేల్ తానికి వోదాం అదే మాటంటార్."

"పటేల్ తల్లి నీ తల్లి___"

"అదే అక్కడను బే"

మళ్ళి దొమ్మలాట, కర్రలొచ్చాయి. గుతుపలొచ్చాయి. శివమెత్తి నట్టుగా పోట్లాట. రెండు వర్గాలుగా చీలిపోయారు మంది.

ఎక్కువ వారు- తక్కువ వారు.

"స్వదేశ - పరదేశాల్లా? కాదు...." అందులో స్వదేశమేది? రెండు శత్రు దేశాల్లా.

## 6

పటేలు ఇవతలికి వచ్చాడు. వచ్చి ఆరామ్‌గా కూర్చున్నాడు.కుర్చీలో కూర్చు న్నాడు. ఏం తిన్నాదో ఏమో మూతి తుడుచుకున్నాడు. తుడుచుకుని ఆ టవల్ బిడ్డ కందిచ్చాడు. అది తీసుకుని వెళ్ళి పోయిందామె. చుట్ట ముట్టించాడు మల్లా రెడ్డి. దమ్ములాగాడు. చిన్నగా దగ్గాడు. దగ్గి ప్రారంభించాడు.

"ఏంర సూరిగా" అని అన్నాడు మల్లా రెడ్డి. సూరిగాడు మాదుగుల్లో పెద్ద. ఆ గుంపుకు నాయకుడుగా ఎన్నుకున్నారంతా కలిసి. అందుకే పటేలు మల్లారెడ్డి వాణ్ణి పిలచాడు. వాడు ముందుకు వచ్చాడు. వచ్చి చప్పుడు చేయకుండా నించున్నాడు మళ్ళి అన్నాడు మల్లారెడ్డి రెట్టించి.

"చెప్పవేంర___ ఏం సంగతి ఏం పంచాతి"

"___ ___ ___"

"అసలూళ్ళె బత్కనిస్తగా ఊరిడ్చి పోవంటరా?"

"అదె దొర మే మెందుకంట వట్ల"

"మరేం పంచాతి?"

"తప్ప దాగి తన్నుకున్నరంతె"

"తప్పదాగి తన్నుకుంటిరి ఐపాయె నా తానికెందు కొచ్చిన్రు"

"సుబ్బన్నె వద్దందయ్య ఆయినే జెప్తడు"

"సుబ్బడ్నే వడ్డుదుర అడు కల్లమక్క బత్కేటోడు. తాగి మీరు మీరు దన్ను కుంరె"


"అయ్యా మేవేం జెప్పినా మాతప్పు జెప్పకపోవొచ్చు జెప్పినగాని మీకు నచ్చాలె. ఇగ ఆళ్ళు జెప్పినా ఆళ్ళ తప్పు జెప్పకపోతే.... అందుకని సూరిగో సుబ్బన్న ఆయన్నడ్గండ్రి"

"ఎంతైన బత్కనేర్చినోళ్ళు"

"గులాబోణ్ణి ఇగేం జెప్పాలె"

"అరె చెప్పరాదుబె ఏం మాట్లాడవ్ ఎక్వతక్వ దొర ముందర" రాజిరెడ్డి అన్నాడు గుంపులోంచి. రాజిరెడ్డి కులం కాపు. ఐనా రెడ్డి అని తగిలించుకుంటు న్నాడు ఇప్పుడు మల్లారెడ్డి వాడు రెడ్లు పోగా వెనకటికి జాగరుదారు. ఆ వాసన పోక దొర అనిపించుకుంటాడు.

సూరిగాడు ముందుకు జరిగాడు. ఉన్నది వున్నట్లు చెప్పాలనుకున్నాడు. చెప్పటం ప్రారంభించాడు. అంతా పొల్లుపోకుండా చెప్పాడు. పటేలు మల్లారెడ్డి విన్నాడు. విని చుట్ట మరొకటి ముట్టించాడు. ముట్టించి నోట్లో పెట్టుకున్నాడు. పెట్టు కుని దమ్ములాగాడు. దమ్ములాగి వది లాడు. అవి రింగులుగా వదులు దామను కున్నాడు. కాని రైలు పొగలా పైకి వెళ్ళింది. మళ్ళి పీల్చాడు. మళ్ళి వది లాడు. ఈ సారి రింగులు వచ్చాయి. వాటి లోంచి కనిపిస్తున్నారు తక్కువ వారు. వారి మాటలు, వాటిలో నిజాయితీ పట్టు




తలా తీర్పు నిజమే చెప్పేదామను కున్నాడు. మళ్ళీ పొగ రింగు అనుకో కుండా నోట్లోనించి బయటకి వచ్చింది అందులో నుండి చూశాడు. తన పూర్వీకులు కనిపించారు— వారిస్తున్న తీర్పులు కనిపించాయి. వారు అదృశ్యమై తను కనిపించాడు. తనవారు కనిపించారు. ఏకు వారంతా కనిపించారు, రాజిరెడ్డి కనిపించాడు. సిద్ధారెడ్డి కనిపించాడు ఇంకా రెడ్లయిన కాపులు కనిపించారు. దొరలైన రెడ్లు కనిపించారు. వారి గ్లాసుల అన్యా కనిపించింది [న్యాయంగా] అసలు అంతా తన వారే. తనకు సహాయం చేసేవారే. ప్రపంచాను పోటీ ఓ వేళ చేస్తే తనను గెలిపించే వారే. తన భుజాల్లాంటి వారు. తన వాళ్ళకే తీర్పు చెప్పాలను కున్నాడు. "అవును చెప్తాను" అది అతని నిర్ధారణ. మళ్ళీ మొదటి పొగరింగు కనిపించింది. రెండోదీ కనిపించింది. రెండూ పోటీ పడుతున్నాయి. రెండూ పోట్లాట ప్రారంభించాయి. పోట్లాడాయి. రెండోరింగు [ఎక్కువ వారిది] మొదటి రింగును [తక్కువ వారిది] చెరిపేశింది, నలిపేసింది. మింగేసింది. అదేరింగు తక్కువ రింగును మింగి పెద్దగా అయింది. పెద్ద కులం వారిలా పెద్దదైంది. మల్లారెడ్డి చూశాడు. చుట్ట ఆరిపేశాడు. రింగు ఆరి పోలేదు. దగ్గరికి రమ్మన్నాడు. వచ్చింది దూరం పొమ్మన్నాడు పోలేదు "నా బుర్రలో కలవు" అన్నాడు. కలిసింది. పటేలు ప్రారంభిస్తున్నట్లుగా దగ్గాడు. అందరి చెవులూ నిక్కాయి, గుండెల వేగం హెచ్చింది. ఆత్రుతగా అందరూ చూశారు.

"అరె సూరిగ" ఎట్లో చూస్తూ పిలిచాడు పటేలు మల్లారెడ్డి.

"..........."

"సుబ్బా" సుబ్బన్నను పిలిచాడు పటేలు.

"అయ్యా"

"ఏంది పీంఢ్ల వంచాతి. ఎంకతా వండగపూట మంచిగుండంఢ్రా అంటె పొద్దట్నించి నాల్గుమాట్ల జూస్తి........ పటేల్ను తందవన్కుంటుఢ్రా.... లేక పూరు దల్గవెత్తవనా ఏంకత నా కెక్కడ సోంబాయిస్తలేదు...."

"ఆ మిమ్మేమవంటరు 'రండి........' నన్యాసులు నేను మనోళ్ళందర్కి కల్లుకు తలో గిలాసిచ్చిన....ఆళ్ళగ్గూడ ఇస్తా వంటె నాతాన లేకపాయె...."

"ఆళ్ళగ్గూడ ఇస్తా వన్కున్నవు.... ఎందు కన్కున్నవ్ ఎన్నడన్న గిలాస్ తోటి దాగిఢ్రా ము దకొడుకులు అడ్గతే"

"ఇగ ఎన్కటికందరు నోర్మూసు కున్నరని మేం మూసుకోవాల్నా" సూరిగారు కొంచెం ధైర్యం చేశాడు.

"అమ్మోవ్ పిట్ట కూత పట్టింది?.... ఆ యిన్నాన గిలాసులు లేవట ఏంజేన్తడు"

"లేకుంటెనె అందరి కన్నిచ్చినాడు"

"అదె రా చెప్తున్న ఆళ్ళది పెద్దకులం. ఆళ్ళు పెద్దోళ్ళు ఇయ్యకపోతే నడువదు. నోట్లె మన్నువత్తది."

"వూకెనె మన్నువత్తాది....అయితే మేవేం జేసినం"

"మళ్ళెట్లె కూస్తవ్.........ఎవఢ్రా కులాల్ ల్లేవన్నది. ఎన్నఢ్రా కులాల్ లేంది. గాంధికి లేదుర కులం?నైరూకు లేదుబె. ఏ కులపోళ్ళు ఆ కులప్పని జెయాలె."

"కులా లేంది దొరా పని జేస్తనే వుంటిమి బత్కుతనే వుంటిమి? కాని ఆళ్ళందర్కి గిలాసులేంది. మాకు నోట్లె ఆకువెట్టి పగ్లిపోయిన గిలాసు తోటి పోస్తాడు....మాదగ్గరేవన్న తక్వ పైసలు దీస్కుంటడా...."

సూరిగాని మాటకు పటేలుకు జవాబు దొరకలేదు. దొరకదు కూడా. కులంవృత్తి చేయమనటంలేదు కాని సమాన హక్కులు కావాలని వారి కోరిక. పటేల మళ్ళీ చుట్ట వెలిగించాడు. మళ్ళీ పొగ వి లాడు. బుఱ్ఱ గోక్కున్నాడు. ఆలోచన తట్టింది. అదీ సగమే. రాజిరెడ్డి, మల్లారెడ్డి కలసి లోనికివెళ్ళి ఇవతలి కొచ్చారు రాములు చూడసాగాడు అరమవసాగింది రాములుకు. మల్లారెడ్డి మళ్ళీ ప్రారంభించాడు.

"ఇంతకు మీరు గిలాసులు గావాల్నని వొచ్చిఢ్రా నాతానికి తప్ప బల్సి ఉన్నుకోని వొచ్చిఢ్రా."

"............"

"సుబ్బడు గిలాసియ్యకపోతె నాతాన్కి రావల్నంటిరి నేను వాగి బతిలాడో బుద్దిజెప్పో మొత్తాని కేదన్న జేస్తుంటిని....కాని మీకు మీరే తన్నుకుంటరట....గుద్దుకుంటరట. ఇటటు పోయి....దూడెలు దూడెలు కొట్లాడి ఆవుల కాళ్ళరగ్గొట్టినటు...... యిట్ల గూచున్న నన్ను....దిడ్డిరి నా తల్లిని అమ్మను ఎంచితిరి ఇదేంపాపం అరె నర్సిహ్మా ఇట్లరా....నువ్ రాజిరెడ్డిమీద కలెవడ్తావ్" ఉరిమాడు పటేలు మల్లారెడ్డి

"ఏందిబే దొరముందర నీల్గుతవ్" అంటూ కావలోడు నర్సిహ్మా కాళ్ళపై నుండి తన కట్టెతో రెండు దెబ్బలు వేశాడు. రాములకు వొళ్ళు మండింది. గుంపులోకి వురికొచ్చాడు....

"ఓ రాములు నీదేందయా... మేం

**కనిపడకపోయినా ఫరవాలేదు!!!**



Ramu

నాయనా బుచ్చిబాబు!

నువ్వి మరో ఆరు సంవత్సరాల వరకు ఇల్లు చేరుకోవద్దని, గడిచిన రెండు సంవత్సరాలు ఎలా బ్రతికావో అలానే ఆ ఆకళ్ళు వెళ్ళబుచ్చుమని కోరుతాం. పై ఫోటోలో గల వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లయితే ఈ మాటలు చెప్పగలరని ఆశిస్తున్నాం.

ఇట్లు
బుచ్చిబాబు తల్లిదండ్రులు.

మేం ఏవన్నైన్నతం........నువ్వివాళ్ళుండి రేబొప్పయెటోణివి రోజు మా దెత్కలు నువ్ జూడొస్తవా" అన్నారంతా ఆ గుంపులోంచి రాములు గ్రుక్క నీరు అదిమి పట్టుకుని యధాస్థానంలో పోయి నిలుచున్నాడు.

"నీ బాంచెన్ కాల్మొక్త....ఎన్నడావల్కి పొయ్యెర్గం...." సూరిగాడు ఏడుస్తూ అన్నాడు.

"అది నాగ్గూడా టెలుస్........అట్లని వూర్కుంటె మీరు సక్కగయెటట్టు తేరాయె....ఆఁ"

"అరె ఐదొందలు జుల్మానైతది ఇస్తె ఇయ్యుండ్రి లేకపోతే పోలీసోళ్ళ చేతులకు వొండ్రి తన్నులు దినండ్రి వేయి రూలు కర్చుపెట్కోండ్రి...."

"నీ కాల్మొక్త పటేలా....మానించినాదు"

"అరె గుమ్మిలోళ్ళు గుమ్మిలుండాలె బిడ్డలు దుడ్డెలోతుండాల్నంటె ఎట్లయితది."

"మూడొందలిస్తమ్ కాల్మొక్త దొర. తక్కరించాలె దొరలు. బాన్సలం"

రాములు కళ్ళూ, చెవులూ వేరే పని మర్చిపోయినాయి. ఏమిటీ బేరం! ఎందుకియ్యాలసలు?

అందరూ గునుగుతూ ఏమో అనుకుంటూనే అటూ ఇటూ తిరిగి మూడొందలు జమచేసి ఇచ్చారు.

రాములు కాశ్చర్యం. ఇంతలోనే మూడొందలు ఎప్పుడూ తను చూడలేదు. పట్నంలో....పట్టపగలు లాంటిపట్నంలో లైటులేదని తన రిక్షా పట్టుకుని చాటుకు తీసుకెళ్ళి జేబులు కాళీచేయడం చూశాడు లైసెన్సు లేదని రిక్షాలో పలి గద్ద లాక్కొని కోర్టుకెళితే బాగా అవుతుందని నమ్మించి....డబ్బులాగడం చూశాడు.

పోలీసు పటేలు డబ్బులు లెక్కపెట్టుకున్నాడు. అందర్నీ తిట్టాడు.

."మనూళ్ళె కమ్మూనిస్టులు మొదలైన్రురా కమ్యూనిస్టులు" మొద్దట్నించి జూస్తున్న ఆ రంగిగాడి పనే ఇదంతా.. మక్కెలిర్గ దంతెగాని తెల్వదు బద్మాష్కు. దున్నపోతును బలియ్యనియ్యలే..

ఇప్పుడు గిలాసుల పంచాతి రాత్రికి ఇండ్లు దోపి సదిగ....జెర అందరు లెక్కతో నుండాలేపోన్రి బిడ్డ"

పటేలు మాటలు విన్నాడు రాములు. విచారం కలిగింది. ఎందుక వస్తిరా ఈ వూరికి అనుకున్నాడు. అనవసరంగా విన్నటి నాయకుని దొంగ వుపన్యాసం విని వస్తిగదా అనుకున్నాడు. వచ్చినందుకు దున్నపోతును రక్షించితిని గదా అనుకున్నాడు. ఐనా అదెంత కాలం వుంటుంది అనుకున్నాడు. ఈ రాత్రయినా ఇంకా ఐపోలేదుకదా అనుకున్నాడు. అనవసరంగా మూడొందలుఅమాయకుల వద్ద వసూలైతే చూస్తూ వూరుకుంటిగదా అనుకున్నాడు. వూరుకోక తానేం చేయగలడు పట్నంలో ఏం చేస్తున్నాడు. కోర్టులో తప్పుకాదని చెప్పుకోనివ్వరు. వారన్నదానిక్కి తలూపుతాడు లేకపోతే డబుల్ ఫైను (రిక్షా పట్టుకున్నపుడు, తప్పైనా కాకున్నా) చెల్లించాలి. రాములుకు తెల్సు....రిపోర్టు పంపించటం కూడా వారికి తెలవదనీ, పంపినా ఏమీ కాదని, తాను ఊరివారందరికీ బోధించా లనుకున్నా తానొక్కడు కల్సి ఏమీ చేయలేడు. రాములు కదిలాడు.

సాయంత్రం భజనకు ప్రైమవ సాగింది! అందరూ వెళ్తుండగా రాములూ కదిలాడు.

## 7

సాయంత్రం ఏడు దాటింది. రాములు గూడెంకేసి నడవసాగాడు. చీకటి ఆవరించుకుంది. ఓ గుడిశదగ్గర ఏదో మానవాకారం కనిపించింది. చేతిలో కొరివి కనిపించింది. పరుగెత్తింది మానవాకారం. రాములు నిర్విణ్ణుడయాడు. చూస్తూండగానే మంటలు లేచాయి. గూడెం నాల్గు మూలలా ఒకేసారి మంటలేచాయి.

అందరూ పరుగెత్తుతున్నారు. మొత్తుకుంటున్నారు. ఒకటే గందరగోళం బయల్దేరింది.

అమ్మోరికి కోపమొచ్చింది.... సర్పంచ్ యాదగిరి అన్నాడు.కాలిపోయేవన్నీ మాల మాదుగుల గుడిశలే.... అంతా తలానోరూ బాదుకున్నారు లాభం లేక పోయింది. అందరూ భయపడుతున్నారు.

"అమ్మోరికి బలియ్యనందుకు గత్తర లేచింది వూళ్ళో అందర్ని చంపుతుంది." అంటున్నారంతా.

"నీ తల్లి ఉత్తుత్తగనె దున్నపోతు బలాపినందుకు ఎంత ఇక్కట్లు వొచ్చెరా" అనుకుంటున్నారు.

"ఇదంత దొర పనిగా"

"ధత్ ఆయనేం జేశిండు"

"మరే వంటవ్"

"అమ్మోరికి కోపమొచ్చింది."

"అంతే నంటవా?"

"పుణ్యానికి చస్తున్నంగద రా రాములుగాణి మాటిని"

"ఆణికేం దెల్సు బే, ఆణ్ణంటవ్"

"ఆడు పట్నవుల వుండెటోడాయె ఇదంత దెబుస్తాది"

నిజంగానె తెల్వదు అనుకున్నాడు రాములు. ఇక్కడ ఇంత నీచం జర్గుతుందని తెల్వదు అనుకున్నాడు. అసలెందుకొచ్చాన్రా అనుకుని ఎవరితో చెప్పకుండానే బస్సు ఎక్కాడు. ●